
www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 26 జూన్ 2024

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



కంద్రిగపేటలో 'నేను బడికి పోతా' ర్యాలీ



ర్యాలీలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రభుత్వం బాలల భవిష్యత్తు కోసం చేపట్టిన 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని కంద్రికపేట ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక అంగన్‌వాడీల ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఇందుకు తల్లిదండ్రులందరూ సహకరించాలని వారు కోరారు. బడి బయట పిల్లలం దరినీ బడిలో చేర్పించాలని, బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, మనబడి చదువుల గుడి కావాలని, మొదలగు నినాదాలతో ఆప్రాంతమంతా ర్యాలీ నినాదాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు, స్థానిక హెచ్చెమ్ అద్దరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కౌలు రైతులకు కష్టాలు తప్పవా?

కౌలు రైతులకు ఈ ఏడాదీ కష్టాలు తప్పేలా కనిపించట్లేదు. నేటికీ సగం మందికి కూడా కౌలుదారు కార్డులు అందలేదు. ఫలితంగా వారు ప్రభుత్వం అందించే ప్రయోజనాలకు దూరమవుతున్నారు. ఈ ఖరీఫ్‌కూ పెట్టుబడికి డబ్బులు లేక బ్యాంకుల నుంచి రుణాల అందక నానా అగచాట్లు పడుతున్నారు. చేసేది లేక ప్రయివేటు వ్యాపారుల వద్దకు పెట్టుబడి కోసం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.


- సిసిఆర్ కార్డుల జారీలో తప్పని జాప్యం
- ఉమ్మడి జిల్లాలో సకాలంలో గుర్తింపు దక్కేనా.!
- ప్రయోజనాలను కోల్పోతామంటున్న కౌలుదారులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఐదున్నర లక్షల మందికి పైగా వరి రైతులుండగా వీరిలో మూడున్నర లక్షల మందికి పైనే కౌలు రైతులున్నారు. సాధారణ రైతుల మాదిరిగా రుణాలు, రాయితీలు, వడ్డీ మాఫీ పథకాలు, పంటల నష్టపరిహారం వంటి ప్రభుత్వ ప్రయోజనాలు వీరికి సక్రమంగా అందడం లేదు. ప్రతి ఏటా అప్పులు చేసి సాగు చేస్తున్నా పెట్టుబడి సొమ్ములు కూడా రాని పరిస్థితులు నెలకున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లు వచ్చి పంటలకు నష్టం జరిగితే అనేకమంది అప్పుల ఊబిలోకి కూరుకుయి చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సందర్భాలు అనేకం చోటు చేసుకుంటున్నాయి. ఇలా కౌలు రైతులు కష్టాల సుడిగుండంలో చిక్కుకుంటున్నా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సిసిఆర్ కార్డుల జారీలో జాప్యం చోటు చేసుకుంటుంది. అంతే కాకుండా పూర్తిస్థాయిలో రైతులందరికీ కార్డులు అందడం లేదు.

జాప్యంతో ఇబ్బందులు

జిల్లాలో 70 శాతం పంటలను కౌలు రైతులే సాగు చేస్తున్నారు. ఖరీఫ్ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. సొంతభూమి ఉన్న రైతులు ప్రభుత్వం అందించే రాయితీ విత్తనాలకు తోడు ఇప్పటికే వారి ఖాతాలో జమ అయిన రైతు భరోసా సొమ్ముతో సాగుకు సిద్ధమవుతున్నారు. కానీ జిల్లాలో ఉన్న కౌలు రైతుల పరిస్థితే మరింత దుర్భరంగా మారింది. వారిని గుర్తించడంలో తీవ్ర ఆలస్యం చోటుచేసుకుంటుంది. ప్రభుత్వం ఏటా వారికి అందించే సిసిఆర్‌సి(క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డు)పత్రాలు ఇప్పటికీ వారికి అందలేదు. యంత్రాంగం వాటి జారీ పనిలో ఉంది. గతంలో ఈ కౌలు పత్రాలు కలిగి ఉన్న రైతులు కూడా మళ్లీ రెన్యువల్ చేయించుకుంటేనే కార్డు మనుగడలోకి వస్తుంది. సిసిఆర్‌సి కార్డు గడువు 11 నెలల్లో ముగుస్తుంది. మళ్లీ భూ యజమాని అనుమతితో కార్డును రెన్యూవల్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ మొత్తాన్ని మే నెలాఖరుకు ముగించి ఖరీఫ్ ప్రారంభమయ్యే జూన్ మొదటి వారంలోపే కార్డులను రైతులకు అందించాల్సి ఉంది. ప్రస్తుతం ఈ ప్రక్రియ నత్తనడకన నడుస్తుంది. ఆగస్టు, సెప్టెంబర్ వరకూ కార్డులు అందే పరిస్థితి కనిపించడం లేదు. వ్యవసాయశాఖ మార్గదర్శకాల ప్రకారం సంబంధిత పత్రాలన్నీ రైతులు సమర్పిస్తే విఆర్‌ఒల ఆమోదంతో ఈ కార్డులను కౌలు రైతులకు అందజేస్తారు. ఈ ప్రక్రియ అంతా జరిగి రైతులకు కార్డులు అందేసరికి ఆగస్టు వంగిని పోయేం అవకాశం ఉందని కౌలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సాగుకు అవసరమైన ంాంంతీ విత్తనాలతో పాటు అర్హత కలిగిన వారి రైతుభరోసా సాయానికి కూడా తీవ్ర జాప్యం జరుగుతుందని చెబుతున్నారు. సిసిఆర్‌సి కార్డులు సకాలంలో అందక కౌలు రైతులు గగ్గోలు పెడుతున్నారు.



నత్తనడకన జారీ ప్రక్రియ

మూడు జిల్లాల్లో మూడున్నర లక్షల మంది కౌలు రైతులు ఉంటారని అంచనా. అయితే ప్రభుత్వం అతి తక్కువగానే లక్ష్యాన్ని నిర్దేశించి అందజేస్తుంది. కాకినాడ జిల్లాలో 57 వేల కార్డులను అందించాలని లక్ష్యంగా తీసుకున్నారు. వీరిలో సుమారు 46 వేల మందికి రూ.190 కోట్లు పంట రుణాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు కేవలం 450 మందికి మాత్రమే కార్డులు అందజేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 77 వేలు కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకున్నప్పటికీ ఇప్పటి వరకు ఒక్క కార్డు కూడా జారీ చేయలేదు. అలాగే తూర్పు గోదావరి జిల్లాలో 1.09 లక్షలు కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకోగా ఇప్పటి వరకు కేవలం 1300 మాత్రమే కార్డులు ఇచ్చారు. దీనిపై రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో భూ యజమానులకు సిసిఆర్ కార్డులపై అవగాహన కల్పించాలి. కార్డుని కౌలుదారుకి ఇచ్చినంత మాత్రాన భూమిపై యజమాని హక్కులకు వచ్చిన ముప్పేమి లేదని వివరించాలి. అదేవిధంగా కౌలు రైతులకు సైతం కార్డు వల్ల ఉపయోగాలను చెప్పి చైతన్యపరచాల్సిన అవసరం ఉంది. కానీ ఇవేమీ అమలు జరగడం లేదు.

ప్రయోజనాలు కోల్పోతున్న కౌలు రైతులు

క్షేత్రస్థాయిలో భూ యజమాని ఒప్పంద పత్రం తప్పనిసరి అంటున్న కారణంగా లక్ష్యం నెరవేరడం లేదు. ప్రభుత్వం కౌలు రైతులకు కచ్చితంగా న్యాయం చెయ్యాలనుకుంటే భూ యజమాని ఒప్పంద పత్రం తీసుకునే బాధ్యతను రాష్ట్రప్రభుత్వమే తీసుకోవాలి. ఈ విధంగా కార్డులు ఇవ్వడం వలన పంట మీద వచ్చే రాయితీలను కౌలు రైతులకు చేరతాయి. కానీ అన్ని రాయితీల్లోనూ కేవలం 10 శాతం కూడా కౌలు రైతులకు దక్కడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి శాస్త్రీయమైన ఆధారాలతో వాస్తవ సాగు దారులకు కేటాయించిన రాయితీలు పూర్తిగా చేరితేనే ప్రభుత్వం లక్ష్యం నెరవేరుతుంది.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

సిపిఎం నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఆంద్ర మాల్యాద్రి

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం జిల్లాలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అంద్రా మాల్యాద్రి, బి.బలరాం కోరారు. ఆదిశగా సిపిఎం నిరంతరం ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతోందని వారు అన్నారు.సిపిఎం జిల్లా కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయం గొల్లగూడెం నందు మంగళవారం నిర్వహించారు .ఈ సమావేశానికి సిపిఎం నాయకురాలు కె.కృష్ణవేణి అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అంద్రా మాల్యాద్రి, బి.బలరాం మాట్లాడుతూ ప్రధానంగా జిల్లాలో గత సీజన్లో రైతులు ప్రధానంగా కౌలు రైతులు అమ్మిన ధాన్యానికి నేటికీ బిల్లులు రాలేదని తక్షణం బిల్లులను విడుదల చేయాలన్నారు. పంట కాలువలు అన్నీ మురుగు డ్రైన్లుగా మారిన నేపథ్యంలో వాటిని మరమ్మతులు చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో ఈ వర్షాకాలం పంటల్లో రైతుల పంటపొలాలు ముంపునకు గురై తీవ్ర నష్టాల్లోకి కూరుకుపోతారని వాపోయారు .ఉపాధి హామీ చట్టంలో గత ఏడు వారాలుగా ఉపాధి బకాయిలు చెల్లించకపోవడంతో ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాల్ని తక్షణం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో తాగునీటి సమస్య రోడ్లు పర్యావరణ సమస్యలు, ఒఎన్‌జిసి గ్యాస్ లీకేజీలతో ఇబ్బందులు గురవుతున్నటువంటి పరిస్థితుల్లో వాటి పరిష్కారానికి నూతన ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ జిల్లా కమిటీ సమావేశంలో కె.కృష్ణవేణి, జి.దుర్గాప్రసాద్, ఎం. బలరాం, పీతల రామచంద్రరావు, టి.నాగ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బోడసకుర్రు బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన



బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

పిఎంజిఎస్‌వై నిధుల నుంచి సుమారు రూ.9 కోట్లతో బోడసకుర్రు నుంచి బెండమూర్లంక వరకు నిర్మిస్తున్న బ్రిడ్జి రోడ్డు నిర్మాణ పనులు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం పరిశీలించారు. రికార్డు స్థాయిలో కేవలం 25 రోజుల్లో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసినందుకు పంచాయతీరాజ్ శాఖ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పైపులు వల్ల రైతులకు నీరు ఇబ్బంది ఉందా అని పరిశీలించారు. ప్రజలకు ఈ తాత్కాలిక వంతెన చాలా అవసరం అని కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ ఇఇ చంటిబాబు, ఇరిగేషన్ ఇఇ శ్రీనివాస్, పంచాయతీరాజ్ డిఇ అన్యం రాంబాబు, అల్లవరం ఎంపిడిఒ కృష్ణ మోహన్, విలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధ కళాకారులకు పింఛన్ రూ.6వేలకు పెంచాలి

ప్రజాశక్తి-కొత్తపేట

అందరికీ పింఛన్లు పెంచిన కూటమి ప్రభుత్వం వద్ద కళాకారుల పింఛన్ కూడా రూ.6 వేలకు పెంచాలని జిల్లాకు చెందిన ఎస్ఆర్ఎల్‌జి కళా సమితి ఉపాధ్యక్షుడు కెజెఎమ్. కేశవ స్వామి ప్రభుత్వాన్ని కోరారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ వృద్ధులైన కళాకారులు తీవ్ర ఆర్థిక ఇబ్బం దులతో అనారోగ్యాలతో కొట్టుమిట్టాడు తున్నారని అన్నారు. గడచిన ఐదేళ్ల పాలనలో ఏ విధమైన సహాయ సహకారాలు అందని కళాకారులు తీవ్ర వేదనలో ఉన్నారన్నారు

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 29న జరిగే లోకదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ లో పెండింగ్లో ఉన్న కేసులు, సివిల్ కేసులు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చునని అన్నారు. ఈ నెల 29వ తేదీ ఉదయం 10 గంటల నుంచి లోక్‌అదాలత్ నిర్వహిస్తారని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పోలీసులు, అధికారులు, న్యాయవాదులు, నేషనల్ లో కథలతో పాల్గొని ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

27న గురుకులాల్లో ఖాళీల భర్తీకి ప్రవేశపరీక్ష

ప్రజాశక్తి-ముమ్మిడివరం

గురుకుల పాఠశాలల్లో ఏర్పడిన ఖాళీలను భర్తీకి ఈ నెల 27న ఉదయం 10 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ముమ్మిడివరం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టి.గంగాభవాని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఠానేలంక పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 6 నుంచి 9వ తరగతి వరకు ఉన్న ఖాళీలకు దరఖాస్తు చేసుకున్న వారికి పాఠశాల ఆవరణలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తు న్నామన్నారు.హాజరయ్యే విద్యార్థినిలు వారి ఆధార్ కార్డు మరియు క్యాస్ట్ సర్టిఫికేట్ జెరాక్స్ కాపీ ని తీసుకురావాలని ప్రిన్సిపల్ కోరారు.

డయేరియా నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో అతిసార వ్యాధి వ్యాప్తి చెందకుండా, ఆ వ్యాధి నిర్మూలనకు క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి మండలాలు వారీగా ఎంపిడిఒలు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లు, వైద్యాధికారులతో డయేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు, నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. జిల్లాలో అతిసార కేసులు నమోదు కాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలైన కమ్యూనిటీ రక్షిత తాగునీరు వనరుల నీటి నాణ్యత పరీక్షలు, ఓవర్ హెడ్ ట్యాంకులలో క్లోరినేషన్ పైపులైన్లు లీకేజీలు, మైక్రో, సాండ్ ఫిల్టర్ల రీప్లేస్మెంటు, సురక్షిత తాగు నీరు సమద్ధిగా అందని ఆవాసాలలో వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీరు సరఫరా, బోరు నీటిని గృహ అవసరాలకు మాత్రమే వినియో గించడం ఆహార కల్తీ, నియంత్రణ చర్యలపై జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి అధికారులకు మార్గనిర్దేశనం చేశారు. జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు నిర్వహించనున్న ప్రచార కార్యక్రమంపై సూచనలు అందించాలని ఆదేశించారు.

అవగాహనా సదస్సు

కపిలేశ్వరపురం: కపిలేశ్వరపురం మండలం పిహెచ్‌సిలో మంగళవారం స్టాఫ్ డయేరియా పై అవగాహనా సదస్సు నిర్వహించారు. జూలై నెల 1 నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు జరిగే కార్యక్రమాలపై పిహెచ్‌సి పరిధిలో అన్ని గ్రామాల వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖలకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బందికి డాక్టర్ పిఎన్‌యస్ డి.రత్న కుమారి అధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డయేరియా వ్యాధి వ్యాప్తిని అరికట్టుట, తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, క్లోరినేషన్ నీటిని తాగుట, నిల్వ ఆహార పదార్థాలను తినకుండా ఉండుట తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఎమ్‌పిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి. రామారావు, హెచ్‌వి టి.మేరీమణి, ఎమ్ఎల్‌హెచ్‌పిలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్య కర్తలు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు .

అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

ఆలమూరు: మండల పరిషత్ కార్యాలయంలో డయేరియా నిర్మూలనపైవర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ అన్ని శాఖల అధి కారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కి హాజరయ్యామని డయేరియా నిర్మూలనకు తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ కె.నాగేశ్వరరావు, తహశీల్దార్ డివిఎన్.అనిల్ కుమార్, ఎంపిడిఒ ఎ.మేరీ రోజ్, పిహెచ్‌సి వైద్యాధి కారులు డాక్టర్ డి.సువర్చల, డాక్టర్ పి.భవాని శంకర్, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత ఎపిని నిర్మించాలని పిలుపు



మాట్లాడుతున్న పట్టణ ఎస్ఐ సురేష్ బాబు

ప్రజాశక్తి-రామచంద్రపురం

డ్రగ్స్ కల్చర్ కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మించాలని పట్టణ ఎస్.ఐ. కె. సురేష్ బాబు విద్యార్థులకు హితవు పలికారు. మత్తు పదార్థాలు వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలు పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులలో చైతన్యం కలిగించుటకు పట్టణ ఎస్.ఐ. కె. సురేష్ బాబు స్థానిక మోడరన్ జూనియర్ కాలేజీ ఎన్ఎస్ఎస్. వాలంటీర్లకు ఈ అవగాహరా సదస్సు ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితం చాలా విలువైనదని,విద్యార్థులు భాద్యతయుతంగా ఉంటూ సమాజంలో మంచి పేరు తెచ్చు కోవాలని చదువుపై దృష్టి సారించాలన్నారు. అనంతరం మోడరన్ అధినేత లయిన్ జివి.రావు మాట్లాడుతూ దేశానికి విలువైన సంపద యువత అని, అటువంటి యువత సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోడరన్ ఎన్ఎస్ఎస్ కో,-ఆర్డినేటర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిపి స్కూల్లో పుస్తకాల పంపిణీ



పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న ప్రకాష్ తదితరులు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం ఎంఎల్ఎ ఆనందరావు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రోళ్లపాలెం, చిట్టిగరువు ఎంపిపి స్కూల్లో యువ నాయకుడు ఆనందరావు అభిమాని కారెం ప్రకాష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నెలు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమం లో బడుగు రామారావు, నూటికుర్తి చంటి, మెరమళ్ళ శివ, రాయుడు రమణ, జనసేన నాయకులు మోటూరి వెంకటేశ్వరరావు, రంకిరెడ్డి తాతాజీ, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి మంగళ వారం విరాళాలు వెల్లువెత్తాయి. కొత్తపల్లి గ్రామానికి చెందిన మద్దాల వెంకట మురళీ గోపాల కృష్ణ కుటుంబ సభ్యులు రూ.33 వేలు, రాజమహేంద్రవరానికి చెందిన కాసాని సత్యనారాయణ కుటుంబ సభ్యులు రూ.10, 116, విజయనగరానికి చెందిన సికె.శర్మ కుటుంబ సభ్యులు రూ.10 వేలు, వైజాగ్‌కు చెందిన అప్పారావు వెంకటరమణ దంపతులు మరియు కుటుంబ సభ్యులు రూ.10 వేలు, పెద్దపల్ల కు చెందిన ఆదినారాయణ వారి కుటుంబ సభ్యులు రూ.10,116, నరసాపురానికి చెందిన జతిన్ రాజ్ జైన్ కుటుంబ సభ్యులు రూ.10 వేలు, పెనుగొండ చెందిన అద్దేపల్లి రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు రూ.10, 116, గుంటూరు చెందిన సుఖవాసి సందీప్ కుటుంబ సభ్యులు రూ.10, 116, పెద్దాపురానికి చెందిన కె.లక్ష్మీ కుటుంబ సభ్యులు.రూ.11,111, విజయవాడ గొల్లపూడి చెందిన గోరంట్ల వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు రూ.10,116, రాజమహేంద్రవరం పంది నాగార్జున కుటుంబ సభ్యులు రూ.10వేలను ఆలయ డిసి భూపతి రాజు కిషోర్ కుమార్ అందజేశారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి తీర్ధ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఆలయ అభివృద్ధికి సహరిస్తు న్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వికలాంగుల సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వ హయంలో వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని తీర్చాలని విపిఎస్ గ్రూపు అధ్యక్షులు మామిడిశెట్టి వెంకటరమణారావు, మండల గ్రూప్ అధ్యక్షులు సోము పోతురాజు, గ్రూప్ ఉపాధ్యక్షులు ద్వారంపూడి గోపాలకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. మండలంలోని చొప్పెల్ల లక్ష్మీదేవి పుంత వద్ద విభిన్న ప్రతిభావంతుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమీక్ష సమావేశం మంగళవారం వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం పెంచిన పెన్షన్, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, రైల్వే పాసులు, బ్యాక్లాగ్ పోస్టులు, ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ట్రై సైకిల్ తదితర అంశాలపై చర్చించారు. అలాగే మా సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు దాసరి వెంకటేశ్వరరావు, భైరవ మూర్తి, అడపా లక్ష్మీ కోలా సుబ్రహ్మణ్యం, కె.నాయుడు, నంద్యాల సుబ్రహ్మణ్యం, సొట్టపు వీర్రాజు, పేరపు శ్రీనివాసు, పేరూరు లోవరాజు, బుజ్జీ రావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: ఎంఎల్ఎ దాట్ల



మృతుల కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేస్తున్న ఎంఎల్ఎ దాట్ల, ఆర్‌డిఒ

ప్రజాశక్తి-కాట్రేనికోన


బాధిత కుటుం బాలను ప్రభుత్వ పరంగా అన్ని విధాలు ఆదుకుంటామని ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో కృష్ణాజిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చింత లోవరాజు, మాగాపు నాగరాజు కుటుంబ సభ్యులకు సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు చేతుల మీదుగా గెద్దనపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం లోవరాజు భార్య విజయలక్ష్మికి, నాగరాజు కుమార్తె చంద్రికకు ఒక్కొక్కరికి రూ.ఐదు లక్షల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమలాపురం ఆర్‌డిఒ కేశవర్ధన్ రెడ్డి, దాట్ల పద్మీ, సర్పంచులు దంతులూరి సీతారామకష్ణంరాజు, చెల్లి సురేష్, రాష్ట్ర మత్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, నాయకులు విత్తనాల వెంకటరమణ, విత్తనాల బుజ్జి, వెంట్రు సుధీర్, కముజు లక్ష్మీరామనారావు, శీలం సూర్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు మాదే యోగేశ్వరి, రాగుర్తి సత్యనారాయణ, రేవు రమేష్, సత్తల ప్రసాద్, డిటి ఝాన్సీ, ఆర్ఐ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధునికి సైకిల్ వితరణ

ప్రజాశక్తి-ఆలమూరు

గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఒక వృద్ధుడికి మంగళవారం సైకిల్ వితరణ చేశారు. దీనిపై సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ వృద్ధుడు కొంతకాలంగా గ్రామ పరిసర ప్రాంతాల్లో కాలినడకన సంచరిస్తూ తన పొట్టకూటి కోసం కొబ్బరి చీపుర్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే విషయం పలువురు తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. ఈ మేరకు తన సొంత నిధులతో నూతన సైకిల్ ను కొనుగోలు చేసి, ఆ వృద్ధుడికి బహూకరించి వ్యాపారానికి ఆసరాగా ఉంటుందని, వినియోగించుకోవాలని ఆయన కోరినట్లు

కార్టూ'నిజం'



విద్యుత్ అధికారులతో ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల అనందరావు విద్యుత్ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలో మూడు సబ్‌స్టేషన్ ఉన్నాయని మరో సబ్‌స్టేషన్ అత్యవసరమని డిఇ రవికుమార్ వివరించారు. తక్షణమే 40 సెంట్ల స్థలం గుర్తించాలని మాంజూరు చేయిస్తానని, అల్లవరం, అమలాపురం, ఉప్పలగుప్తం మండలాల్లో ఓల్టేజ్ పై పూర్తి వివరాలు ఇస్తే అక్కడ కూడా సబ్ స్టేషన్ లు నిర్మిస్తామని ఎంఎల్ఎ అన్నారు. నాలుగు సబ్ స్టేషన్స్ నిర్మాణానికి అంచనాలు తయారు చేయమని ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో ఎడిఇ జి.అన్నవరం, ముమ్మిడివరం ఎడిఒ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-రాజోలు

రాష్ట్ర మంత్రి, టెక్కలి ఎంఎల్ఎ కింజవరపు అచ్చెన్నా యుడును మంగళవారం రాజోలుకు చెందిన టిడిపి నాయకుడు, రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు జగడం సత్యనారాయణ, తాటిపాక సర్పంచ్ కోటిపల్లి రత్న మాల విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. జగడం మాట్లాడుతూ అచ్చెన్నాయుడుఅత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతోపాటు మంత్రిగా ఎంపిక అవడం పట్ల ఆపార్టీ శ్రేణులకు ఆనందంగా ఉందన్నారు. రత్నమాల మాట్లాడుతూ టిడిపికి పూర్వవైభవం తీసుకురావడంలో అచ్చెన్నాయుడు ఎంతో కృషి చేశారని అన్నారు.

మూలస్థానం విఆర్‌ఒ రాజేశ్వరి మృతి



రాజేశ్వరి(ఫైల్)

ప్రజాశక్తి-ఆలమూరు

మూలస్థాన అగ్రహారం విఆర్‌ఒ కప్పల రాజేశ్వరి(48) అనారోగ్యంతో మతి చెందారు. నాలుగు రోజులుగా రాజమహేంద్రవరం ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. బడుగువానిలంకకి చెందిన రాజేశ్వరి అదే గ్రామంలో విఆర్‌ఎగా పనిచేసారు. గ్రామ సచివాలయాల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా విఆర్‌ఒగా పదోన్నతి పొందారు. ఈమెకు భర్త ఉన్నారు.

ధరల నియంత్రణపై నివేదిక రూపొందించాలి: జెసి

ప్రజాశక్తి-అమలాపురం

ఇటీవల కాలంలో పెరిగినకూరగాయల ధరలు నియంత్రణ కొరకు అధికారులు సమగ్ర నివేదిక రూపొందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పౌర సరఫరాలు మార్కెటింగ్, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో జిల్లా ధరల మోనిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించి ధరల నియంత్రణపై పలు సూచనలు చేశారు. ఇటీవల కాలంలో కూరగాయల ధరలు పెరుగుతున్న దష్ట్యా రైతులకు లాభదాయకంగా, వినియోగదారులకి సరసమైన ధరలకు అందించే క్రమంలో సరఫరా దారులను గుర్తించి నివేదిక అందచేయాలని ఆమె స్పష్టం చేశారు. మార్కెట్ లో లభ్యమవుతున్న కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ పద్ధతులు చేపట్టే దిశలో చర్యలు తీసుకోవాలని సూచిం చారు. కూరగాయలు సాగుదారుల సమాచారాన్ని ఉద్యాన శాఖ నుండి తీసుకొని జిల్లాలోని స్థానిక కూరగాయల రైతుల నుంచి కూరగాయల లభ్యత రైతుల నుండి ఆ కూరగాయలను ఎస్టేట్ ఆఫీసర్లు/డ్వాక్రా గ్రూప్‌ల ద్వారా రైతు బజార్ల విక్రయాలలో లభ్యమ య్యే మార్గాల గురించి సమగ్ర సమాచారం అందజేయాలన్నారు. కూరగాయలు ధరలు నియంత్రిం చడం ద్వారా రైతులకు లాభదాయక ధరలు, రైతు బజార్ ఖాతాలకు లాభాలు అందించే క్రమంలో విని యోగదారులకి సరసమైన ధరలకు అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. టమోటా ధరలు పెరుగుదల నేపథ్యంలో రైతు బజారుల ఎస్టేట్ ఆఫీసర్లు ద్వార సరియగు టమోటా ఇండెంట్‌ను సమర్పించి చిత్తూరు జిల్లా మదన పల్లి, మార్కెట్ యార్డు నుండి దిగుమతి చేసుకుని రైతు బజార్లు ద్వారా ఒక కౌంటర్ ను ఏర్పాటు చేసి ఒకరికి 1 కెజి చొప్పున నో లాస్ నో ప్రాఫిట్ విధానంపై అమ్మకానికి గాను చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంలో ఎదురైన సమస్యలు వాటి పరిష్కార మార్గాలు తో కూడిన నివేదిక అందచేయా లని జెసి స్పష్టం చేశా రు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఎడి సునీల్ వినయ్, డిఎస్ఒ ఎ.పాపారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసు బాబు, ఉద్యాన శాఖ అధికారులు రైతు బజార్ ఎస్టేట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

హోటల్స్‌పై ఎంఎస్ఒ తనిఖీలు

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలో పలు హోటల్స్‌ను సివిల్ సప్లయిస్ అధికారులు తనిఖీలు చేపట్టారు. మంగళవారం ఎంఎస్ఒ కీర్తి ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు చేపట్టగా నిబంధనలకు విరుద్ధంగా వంట గ్యాస్‌ను వినియోగిస్తున్నట్లు గుర్తించారు. అలాగే గ్యాస్ రీఫిల్లింగ్ చేసే షాప్‌లలో తనిఖీలు నిర్వహించి 5 డోమెస్టిక్ సిలిండర్‌లను సీజ్ చేసి సదరు నిర్వాహకులపై కేసులను నమోదు చేశామన్నారు. స్వాధీనం చేసుకున్న సిలిండర్‌లను పవన్‌కుమార్ గ్యాస్ ఏజెన్సీకి అప్పగించినట్లు ఎంఎస్ఒ తెలిపారు. ఈ తనిఖీలలో పెద్దాపురం ఎంఎస్ఒ విజయకుమారి, విఆర్ఒ తులసిరాంజీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గోకవరం

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన కామరాజుపేటలో మంగళవారం చోటు చేసుకుంది. మండలంలోని కామరాజుపేట గ్రామానికి చెందిన చంద్రు రమణ (29) వ్యక్తిగత పనులపై గోకవరం వచ్చి పనులు ముగించుకొని తిరిగి వెళుతుండగా గోకవరం శివారులో తన బైకు అదుపు తప్పి ప్రమాదానికి గురై తీవ్రంగా గాయలపాలయ్యాడు. తీవ్రరక్తస్రావం కావడంతో మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

వరుస దొంగతనాలతో ప్రజల ఆందోళన

ప్రజాశక్తి- రాజానగరం

రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతానాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు జరుగుతున్నాయి. ఈ నెల 18న రాత్రి రాజానగరం కొత్త కాలనీలో మూడు ఇళ్ల తాళాలు పగులగొట్టి చోరాలకు పాల్పడ్డారు. బంగారం, నగదు భారీగా అపహరించారు. పాతవెలుగుబొంద జగన్న కాలనీలో సోమవారం రాత్రి మరో చోరీ జరిగింది. కాలనీలో నివాసం ఉంటున్న బర్ల భవానీ ఇంటికి తాళం వేసి ఊరికి వెల్లింది. తిరిగి వచ్చే సరికి ఇంటిలో సుమారు నాలుగు కాసుల బంగారం, ఒక కేజీ వెండి, రూ.25 వేల నగదు దొంగతనం జరిగినట్లు గుర్తించారు. సంఘటనా స్థలానికి క్లూస్ టీమ్‌తో పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ప్రజాశక్తి - పెదపూడి

మండలానికి చెందిన గొల్లల మామిడాడ గ్రామంలోని గమ్యం జూనియర్ కాలేజీలో మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ ఆర్‌జె. సతీష్‌బాబు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్ధాలు గురించి, మాదకద్రవ్యాలతో పట్టుబడితే చట్టరీత్యా తీసుకొనే కఠిన చర్యలు, తదితర అంశాలపై వివరించారు. మాదకద్రవ్యాల గురించి ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గమ్యం జూనియర్ కాలేజీ ఛైర్మన్ కర్రి శివారెడ్డి, ఎన్.దొరబాబు, పి.సత్యనారాయణ, సెబ్ ఎస్ఐ ఐఎన్ఎస్.బాలాజీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఎల్ఎను కలిసిన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలోని విట్ కర్ గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయులు మంగళవారం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్పను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎయిడెడ్ పాఠశాలల్లో నెలకున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై చినరాజప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, హైస్కూల్ కరస్పాండెంట్ మైలాబత్తుల జానీమోజెస్, హెచ్ఎం రత్నకుమారి పాల్గొన్నారు.

అసైన్డ్ భూములను వారసులకు ఇవ్వాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని కోరంగి గ్రామంలో ఉన్న సర్వేనెంబర్ 256/1, 276/30 వరకూ గల 96 ఎకరాల అసైన్డ్ భూములను లబ్ధిదారుల వారసులకు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్, కె.సింహాచలం, డి.అదృష్టదీపుడు ఒక ప్రకటనలో కోరారు. 1970లో కోరంగి గ్రామంలో ప్రభుత్వం ఒక్కొక్కరికి 2.40 ఎకరాలు చొప్పున 40 మంది లబ్ధిదారులకు అసైన్డ్ భూమి ఇచ్చిందన్నారు. ఆ భూమిని సెల్వరాజ్ అనే వ్యక్తి అన్యాక్రాంతం చేసి రొయ్యల చెరువులుగా మార్చి అనుభవించగా వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం ఆధ్వర్యంలో 2007లో లబ్ధిదారులతో కలిసి భూముల్లో జెండాలు పాతి పలుమార్లు ప్రభుత్వ అధికారులకు, తాజా, మాజీ శాసనసభ్యులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అప్పటి రెవెన్యూ అధికారులు కోర్టులో పెండింగ్ లో ఉన్నదని అది తేలిన వెంటనే భూములు అప్పగిస్తామని చెప్పి ఏళ్లు గడిచిన ఇప్పటివరకు లబ్ధిదారులకు భూములు అప్పగించ లేదంటే ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పేదల పట్ల, చట్టాల అమలుపట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్ధమవుతుందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు లబ్ధిదారుల వారసులకు ఆ భూమిని వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు.

మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ

ప్రజాశక్తి - పెద్దాపురం



సదస్సులో మాట్లాడుతున్న సిఐ సుబ్రహ్మణ్యం

మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా మండలానికి చెందిన చంద్రమాంపల్లి గ్రామంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మంగళవారం జరిగిన ర్యాలీ అనంతరం జడ్‌పి హైస్కూల్‌లో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎయుబి సిఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ ఎవివి.శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల వైపు ఆకర్షితులైతే వారి భవిష్యత్తు నిర్వీర్యం అవుతుందన్నారు. మాదక ద్రవ్యాల వైపు యువత ఆకర్షితులు కాకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా వారు మాదకద్రవ్యాల వల్ల అనర్ధాలు, అనారోగ్య సమస్యలపై వివరించారు. విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా స్పష్టమైన అభిప్రాయంతో ఉండాలని, చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

అభివృద్ధి పనులను పరిశీలించిన మల్లాడి

ప్రజాశక్తి - యానాం



నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆయా శాఖల అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. స్థానిక గోపాల్ నగర్‌లోని ఆయుష్ ఆసుపత్రి నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు వ్యవసాయ శాఖ నుంచి భూములు బదలాయింపు తదితర అంశాలపై సమీక్షించారు. ఆయుష్ ఆసుపత్రి నిర్మాణం వద్ద భూములను ప్రజాపనులశాఖ రెవెన్యూ సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యానాం పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి, ప్రజా పనుల శాఖ, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శ్రీ విద్యాలయ పాఠశాలకు నోటీసులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలానికి చెందిన సుంకరపాలెంలో ఉన్న శ్రీ విద్యాలయా ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు నోటీసులు జారీ చేసినట్లు ఎంఇఒ ఎ.మంగాయమ్మ తెలిపారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో కాకినాడ డివైఇఒ కె.వెంకటేశ్వరరావు పాఠశాలను తనిఖీలు చేశారని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో పాఠశాల యాజమని చోడిశెట్టి శ్రీనివాస్‌కు నోటీసులు జారీ చేసినట్లు ఎంఇఒ మంగాయమ్మ తెలిపారు.

పిల్లారాయ స్వామికి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - యానాం

యానాంలోని పిల్లారాయ స్వామికి ఆలయ అర్చకులు మానేపల్లి వీరభద్ర శర్మ పర్యవేక్షణలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాంగారక చతుర్థి, సంకష్టచతుర్థిని పురస్కరించుకుని ఆలయంలో భక్తులచే లక్షగరికపూజ, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, 108 లీటర్ల ఆవుపాలు, విశేష ద్రవ్యములచే ప్రత్యేక పూజలు చేశారు.

గ్రంథాలయానికి ఫ్యానుల బహుకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న శాఖా గ్రంథాలయానికి మంగళవారం టిడిపి పట్టణ కార్యదర్శి, మహారాణి సత్రం మాజీ ఛైర్మన్ తూతిక రాజు, నాగు సోదరులు ఫ్యానులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు, సింగం బుల్లయ్య, కొమ్మన అప్పారావు, నాని, బి అరవింద్, రామారావు, నరేంద్ర కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

తాగునీటి కోసం రూ. 23 కోట్లు మంజూరు


ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చిన్నరాజప్ప

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మున్సిపాలిటీలో తాగునీటి సరఫరాను మెరుగు పరచేందుకు రూ.23 కోట్లు నిధులు మంజూరైనట్లు నిమ్మకాయల చినరాజప్ప వెల్లడించారు. మంగళవారం పట్టణంలోని 25వ వార్డు వేలంపేటలో ఎంఎల్ఎగా హ్యాట్రిక్ సాధించిన సందర్భంగా వార్డు ప్రజలు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు రక్షిత మంచినీరు అందించే విషయంలో ఇబ్బందులు ఉన్నందున వాటిని పరిష్కరించేందుకు రూ.23 కోట్లతో పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ లోతట్టు ప్రాంతంగా ఉన్నందున దానిని ఎత్తుచేసి వర్షపు జలాలు నిలువకుండా పనులు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే ప్రధాన రహదారులకు మరమ్మతులు చేపట్టడంతోపాటు మధ్యలో నిలిచి పోయిన వెలమ కమ్యూనిటీ హాలు నిర్మాణం పూర్తి చెయ్యనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు అడబాల కుమార స్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, నాయకులు యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, కౌన్సిలర్ బలుసు వాసు, తెదితరులు పాల్గొన్నారు.


డిజిపితో ఎంఎల్ఎ పంతం నానాజీ

డిజిపిని కలిసిన ఎంఎల్ఎ పంతం

ప్రజాశక్తి - కరప

రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమలరావును కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ మంగళవారం మర్యాదపూర్వకంగా కలివారు. మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు కార్యాలయంలో ఆయనను కలిసి నానాజీ శుభాకాంక్షలు తెలిపారు.

రోగులకు మెరుగైన వైద్యానికి చర్యలు

రాజమహేంద్రవరం : రోగులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామని, దాతల సహకారంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పిస్తామని ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం ఆయన కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. వివిధ విభాగాలను తనిఖీ చేసి లోటుపాట్లను ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందేలా చర్యలు చేపడతామన్నారు. ఒపి వద్ద సర్వర్ లోపం కారణంగా కొద్దిగా జాప్యం జరుగుతోందన్నారు. దానిని సరి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. సర్వర్ పని చేయని పక్షంలో మాన్యువల్‌గా ఓపీ ఇస్తున్నారన్నారు. ఎపి పేపరు మిల్లు సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా టెస్టింగ్ ఎక్విప్‌మెంట్‌ను సమకూరుస్తామన్నారు.